WWW.KALAMNIGHA.COM

కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 17 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 258, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## హైదరాబాద్‌లో 7.1 డిగ్రీలు

గతంలో ఎన్నడూ లేనంతగా పడి పోతున్న ఉష్ణోగ్రతలు



2

## నేడు లోక్‌సభకు జమిలి బిల్లు

సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి



2

# 10 లక్షల... రేషన్ కార్డులు

గడిచిన పదేళ్లలో పెండింగ్‌లో 18 లక్షల దరఖాస్తులు

## రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డుల జారీ



- కులగణన సర్వే ఆధారంగా కార్డుల మంజూరు
- త్వరలో చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియ
- కొత్త పేర్ల నమోదుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు
- మంత్రివర్గ ఉప సంఘం సిఫారసుల మేరకు కొత్త కార్డులు
- 31 లక్షల మందికి ప్రయోజనం
- శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన

హైదరాబాద్ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్య బోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు, మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారని వెల్లడిరచారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం, కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం ..మిగతా 2లో



## జై శ్రీరామ్ నినాదాలు నేరపూరితం ఎలా అవుతుంది?

మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు

ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): జైశ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జైశ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖల్కెంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని ..మిగతా 2లో

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్

మార్చి 5 నుంచి... ఇంటర్ పరీక్షలు

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్



హైదరాబాద్ డిసెంబర్16(నిఘా న్యూస్): తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల్కెంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి ..మిగతా 2లో



## లగచర్ల రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడతాం

అధైర్యపడొద్దు: కేటీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో అరాచక, దుర్మార్గమైన ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. భూములు ఇవ్వని పాపానికి దళిత, బలహీనవర్గాల రైతులను జైల్లో పెట్టారని మండిపడ్డారు. భూములు ఇవ్వమన్న రైతులపై కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శాసన సభలో చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో అసెంబ్లీని నేటికి వాయిదా వేశారు. దీంతో శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. గిరిజన రైతులకు సంకెళ్లా.. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ..మిగతా 2లో



## ఈ-కార్ రేసు వ్యవహారంలో చట్టప్రకారమే దర్యాప్తు

కేటీఆర్ అరెస్టుపై నేనేమీ చెప్పలేను

చట్టం తన పని తాను చేస్తుంది: మంత్రి పొంగులేటి

ఈ-కార్ రేసులో విచారణకు గవర్నర్ అనుమతి

చట్ట ప్రకారం ఏసీబీ దర్యాప్తు కొనసాగిస్తుందన్న మంత్రి

కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చ

హైదరాబాద్ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): ఈ-కార్ రేసు వ్యవహారంలో చట్టప్రకారమే దర్యాప్తు కొనసాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే అనుమతి లభించిందని, గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన దస్త్రాన్ని ఇవాళ రాత్రి, లేదా మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఏసీబీకి(అవినీతి నిరోధక శాఖ)కు పంపిస్తారని చెప్పారు. చట్టప్రకారం అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు కొనసాగుతుందని పొంగులేటి తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం సమావేశం వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు అందించారు. ఈ-కార్ రేసులో అవకతవకలపై విచారణకు గవర్నర్ అనుమతిపై కేబినెట్‌లో చర్చ జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారంలో జరిగిన దోపిడీపై కేబినెట్‌లో చర్చించామని వెల్లడించారు. కేటీఆర్ అరెస్టుపై ..మిగతా 2లో

## రివర్స్ టెండరింగ్‌తో... రాష్ట్రం సర్వనాశనం

నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్

రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సరర్వనాశనం

పోలవరంపై అధికారులతో సమీక్ష సందర్శన

పోలవరం, అమరావతి రెండు కళ్లు

సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



ఏలూరు డిసెంబర్16 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు ..మిగతా 2లో



## మంత్రిగా నాగబాబు శాఖపై కసరత్తు

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం భేటీ

పలు కీలక అంశాలపై చర్చ

నాగబాబుకు మంత్రి వర్గంలో చోటుపై ఆరా

2

## నోటీసులకు స్పందించకపోతే... మోహన్ బాబు అరెస్టు తప్పదు



దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు

2

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

ఇప్పటికైనా కేంద్రం స్పందించాలి.. లోక్‌సభలో ప్రియాంక గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ డిసెంబర్16(నిఘా న్యూస్): బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని ..మిగతా 2లో





## 10 లక్షల... రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...


గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడిరచారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.



## జై శ్రీరామ్ నినాదాలు నేరపురితం ఎలా అవుతుంది?

మొదటి పేజీ తరువాయి...

సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్‌ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా, దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడిరగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జైశ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్, ప్రొసీడిరగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జైశ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.



## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి...

22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమస్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

## ఈ-కార్ రేసు వ్యవహారంలో చట్టప్రకారమే దర్యాప్తు

మొదటి పేజీ తరువాయి...

తానేమి చెప్పలేనని. చట్టం తన పని తాను చేస్తుందని వివరించారు. బాంబు తుస్సుమందని ఇటీవల బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారన్న పొంగులేటి అది తుస్సుమనేదైతే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణ ఎందుకు చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఎమ్మెల్యేల్లా కాకుండా గూండాల్లా ప్రవర్తించారని మండిపడ్డారు. మాట్లాడటానికి అంశం లేనందుకే ప్లకార్డులు, నినాదాలతో సభకు ఆటంకం కలిగించారని ఆక్షేపించారు. ఈ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెడతామని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉండదని పొంగులేటి అన్నారు. ప్రధానమైన అవినీతిని ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు.

# లగచర్ల రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడతాం



మొదటి పేజీ తరువాయి...

మీడియాతో మాట్లాడుతూ.. లగచర్ల అంశంపై చర్చించరట కానీ.. పర్యాటకంపై చర్చిస్తామంటున్నారని మండిపడ్డారు. లగచర్ల రైతులు ముగ్గురు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఓ రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ట్రీట్‌మెంట్ చేయించారని పేర్కొన్నారు. కొడంగల్ నీ జాగీరా.. రైతుల భూములు గుంజుకుంటారా అని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు చేసినా రైతుల తరఫున పోరాడతామని స్పష్టం చేశారు. ఆదానీతో రేవంత్ దోస్తీని నిలదీయాలని టీషర్టులతో వస్తే లోనికి వెళ్లనీయలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతుల అంశంపై చర్చించాలని పట్టుబట్టినా చర్చ పెట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు. న్యాయం జరిగేదాకా పోరాడుతామని.. లగచర్ల రైతులు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. ఫార్మాసిటీకి 14 వేల ఎకరాలను సేకరించి పెడితే కాంగ్రెస్ ప్రభుత్వమే వద్దన్నదని తెలిపారు. రైతులకు రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి రూపాయి తెచ్చింది లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రశ్నించినా, సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినా జైలుకు పంపిస్తామని రేవంత్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది అరాచక ప్రభుత్వమా? ప్రజాస్వామ్య ప్రభుత్వమా అని కేటీఆర్ నిలదీశారు. రాజ్యాంగేతర శక్తిగా రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## నేడు లోక్‌సభకు జమిలి బిల్లు

### సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి



న్యూఢిల్లీ డిసెంబర్ 16(నిఘా న్యూస్): దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడిరచాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకు తీసుకు రావాలని కేంద్రం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియ నున్నాయి.

## హైదరాబాద్‌లో 7.1 డిగ్రీలు

### గతంలో ఎన్నడూ లేనంతగా పడి పోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

మొదటి పేజీ తరువాయి...

కోరారు. బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఫీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

## నోటీసులకు స్పందించకపోతే... మోహన్ బాబు అరెస్టు తప్పదు

### దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు



హైదరాబాద్ డిసెంబర్ 16 (నిఘా న్యూస్): మోహన్ బాబు మంచు మనోజ్ వివాదంలో ఇప్పటికే మూడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశామని..దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మోహన్ బాబు అరెస్ట్ విషయంలో ఎక్కడ ఆలస్యం లేదని స్పష్టం చేశారు. ఆయన వద్ద మెడికల్ రిపోర్ట్ తీసుకోవాలని చెప్పారు. మోహన్ బాబుకు నోటీస్ ఇచ్చామని.. ఈ నెల 24 వ తేదీ వరకు సమయం అడిగారని తెలిపారు. 24వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు కూడా మోహన్ బాబుకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. 24వ తేదీ లోపు ఎగ్జామిన్ చేయొచ్చా లేదా అనే విషయం గురించి కోర్టును అడుగుతామని అన్నారు. రాచకొండ పరిధిలో మోహన్ బాబుకు ఎలాంటి గన్ లైసెన్స్ లేవని తేల్చిచెప్పారు. మోహన్ బాబు వద్ద రెండు గన్స్ ఉన్నాయన్నారు. డబుల్ బ్యారెల్ ఒకటి .స్పానిష్ మేడ్ రివాల్వర్ ఒకటి ఉందని వివరించారు. మోహన్ బాబుకు మరోసారి నోటీస్ ఇస్తామని తెలిపారు. మరోవైపు నోటీసులకు స్పందించకపోతే అరెస్ట్ చేస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. మరోవైపు.మంచు ఫ్యామిలీలో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య ఏదో జరుగుతుందంటూ ప్రచారం జరిగింది. దీంతో శంషాబాద్ మండలంలోని జల్‌పల్లిలో మోహన్ బాబు నివాసంలోకి మంచు మనోజ్ బలవంతంగా వెళ్లారు. ఆ తర్వాత మోహన్ బాబు ఆడియో క్లిప్ విడుదల చేశారు. అదే సమయంలో మోహన్ బాబు పెద్ద కుమారుడు మంచు విష్ణు. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. ఇంతలో విలేకర్ల సమావేశంలో మంచు మోహన్ బాబు సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో ఓ మీడియా ఛానెల్ జర్నలిస్ట్‌పై ఆయన మోహన్‌బాబు వివాదంలో మూడు కేసులు దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు.

## రివర్స్ టెండరింగ్‌తో... రాష్ట్రం సర్వనాశనం

మొదటి పేజీ తరువాయి...

పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిరదన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడిరచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఫీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జార్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడిరచారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జనవరి 2 న డయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధుకారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉ న్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

## మంత్రిగా నాగబాబు శాఖపై కసరత్తు

### ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

### నాగబాబుకు మంత్రి వర్గంలో చోటుపై ఆరా

అమరావతి డిసెంబర్ 16 (నిఘా న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై ఈ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయనకు కేటాయించే శాఖలపై కూడా ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది. చంద్రబాబుతో జరిగిన భేటీలో ప్రధానంగా పవన్ కళ్యాణ్ శాఖకు సంబంధించి అంశాల్లో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. త్వరలో జరిగే సహకారం సంఘాల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రాజ్యసభ ఎన్నికలు పూర్తవడం, కొత్త సభ్యులు కొలువుదీరిన నేపథ్యంలో నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలనే నిర్ణయంపై ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది. చంద్రబాబుతో జరిగిన భేటీలో నామినేటెడ్ పదవుల తుది జాబితాను ఖరారు చేయడంతో పాటు ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## ఉప్పల్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



**ఉప్పల్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఎస్.యమునారాణి జెఎన్టియు హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్య సుష్మ పట్నాయక్ పర్యవేక్షణలో డాక్టరేట్ పట్టాను శుక్రవారం పొందారు. "ఎ స్టడీ ఆన్ వర్క్ ఫ్లో ప్రెడిక్షన్స్ ఫర్ హెల్త్ కేర్ యూజింగ్ ప్రాసెస్ మైనింగ్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను జెఎన్టియు నుండి పీహెచ్డి డిగ్రీ పొందారు. ఈ సందర్భంగా యమునారాణిని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.రవిప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, అధ్యాపక బృందం, విద్యార్థి బృందం అభినందించారు.

## నాచారం డివిజన్ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

### జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**నాచారం, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ లోని పలు సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరు చేయాలని కోరుతూ ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు సోమవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు అయిన 64 లక్షల నిధులు కన్సెల్ అవ్వగా బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని తిరిగి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తక్షణమే మంజూరు చేయటం జరిగింది. రామ్ రెడ్డి నగర్ లోని వర్షపు నీటి సమస్య పరిష్కారానికి ఇదివరకు ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో నుండి ఉన్న నాలా స్థానం లో పైపులైన్ వేయించాలని కోరడం జరిగింది. రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ఇంద్రానగర్ రవీంద్ర నగర్ వైపు ప్రజలకు ఒక పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## బీరప్ప గడ్డ-2 అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి




**చిలుకానగర్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా సోమవారం బీరప్ప గడ్డ -2 అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. బీరప్ప గడ్డ - 1,2 పీ ఎన్ టీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ -2 అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయా ప్రశాంతి తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, సూపర్వైజర్ వెంకటరమణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు నెలలు ప్రారంభం అయిన పిల్లలకు ఎలాంటి పౌష్టికారం పెట్టాలో వారి ఎదుగుదల బాగుంటాలంటే సరైన వయస్సు బరువు రావాలంటే మంచి పౌష్టికాహారం ఇచ్చే అంగన్వాడీ కేంద్రాలలో బాలమృతం అందించాలి అన్నారు. ప్రతి బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్యే వరకు మాత్రమే తల్లిపాలు సరిపోతాయని పేర్కొన్నారు. ఏడు మాసాల నుండి అనుబంధ ఆహారం కచ్చితంగా అవసరమని చెప్పారు. ప్రతి తల్లి ప్రతి బిడ్డకు సరైన పోషణ రావాలంటే బాల్ అమృతం కచ్చితంగా పెట్టాలన్నారు. అలాగే పాలు పండ్లు ఇవ్వాలని సూచించారు.

## నూతన సిసి రోడ్ల నిర్మాణములు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్.



**తూప్రాన్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 4వ వార్డు బోయ కాలనీలో రోడ్డు సరిగ్గా లేక తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్న నేపథ్యంలో మున్సిపల్ ప్రజల కోరిక మేరకు సి సి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది, మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్ పనులను పరిశీలించి నాణ్యత విషయంలో రాజీ పడకుండా రోడ్డును నిర్మించాలని కాంట్రాక్టర్ కు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, వార్డు ప్రజలు, పాల్గొనడం జరిగింది.



ఈనెల 18వ తేదీ బుధవారం సాయంత్రం నల్లకుంట లోని తన ఇంటి వద్ద నిర్వహిస్తున్న శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజకు రావాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పడిపూజకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని దూసరి ఆయనకు అందజేశారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):*


# రుణమాఫీపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం

- రైతు బరోసా తక్షణం అమలు చేయాలి
- పేదలందరికీ రూ.12వేలు ఇవ్వాలి
- రైతాంగ ఆందోళనలపై నిర్బంధం ఎత్తివేయాలి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా ధర్నాలు



**ఖమ్మ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రూ.2 లక్షల లోపు రుణాలున్న రైతుల్లో ఎక్కువ మందికి మాఫీ జరగలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపిచారు.రాష్ట్ర వ్యాపితంగా 50 లక్షల మంది రైతులుంటే అందులో 50 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని రూ. 2 లక్షల లోపుఉన్న రైతులలో కూడా వివిధ కారణాలతో మాఫీని నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం పిలుపుమేరకు సోమవారం ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండలకేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ అర్బన్,రఘునాథపాలెం మండల కేంద్రాలవద్ద జరిగిన ఆందోళనలలో పాల్గొన్న హేమంతరావు మాట్లాడుతూ పాస్ పుస్తకాలు లేవని, కుటుంబ సభ్యుల సంఖ్య సరిపోలేదని రుణమాఫీని నిలుపుదలచేశారని మరణించిన రైతులకు సంబంధించి రుణమాఫీ జరగలేదన్నారు. 4వ దఫా రూ.3 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా రైతుల ఖాతాలలో జమకాలేదన్నారు. రైతు బరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఊరిస్తుందని అమలుకు వాయిదాలు పెడుతుందని ఆరోపించారు.సంవత్సర కాలంగా రైతు బరోసా లేదని నవంబర్, డిసెంబర్ అంటూ వాయిదాలు వేసి ఇప్పుడు సంక్రాంతి అంటున్నారని రైతుబరోసాను రైతుల ఖాతాలలో వెంటనే జమచేయాలన్నారు. రైతు బీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని హేమంతరావు తెలిపారు.ధాన్యం,పత్తి కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని వారు తెలిపారు.దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న రైతాంగం పోరాటం బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీచార్జీలు చేయడం నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు.నూతన సాగు చట్టాలను దొడ్డిదారిన అమలు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని రైతాంగ ఉద్యమాలకు సంబంధించి నమోదైన కేసులన్నింటినీ తక్షణం ఎత్తివేయాలని, ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న రైతులను తక్షణం ఉపసంహరింపచేయాలని హేమంతరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి అమలు చేయనున్న ఆర్థిక చేయూత పథకాన్ని భూమిలేని ప్రతి పేదవానికి 12 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పట్టణ, గ్రామీణ పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపచేయాలన్నారు. ఖమ్మం రూరల్, అర్బన్, రఘునాథపాలెం మండల రెవిన్యూ అధికార్లకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందచేశారు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, పాసంగుల చంద్రరావు, బానోత్ రామకోటి, మిడికంటి పెద్ద వెంకటరెడ్డి, మామిడి సుర్యరెడ్డి, వెన్నం భాస్కర్, శ్రీనాథరెడ్డి, వెంపటి రాము పాల్గొనగా అర్బన్ కార్యాలయం ముందు ధర్నాలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె. జానిమియా, మహ్మద్సలాం, పగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనెశశిధర్, ఎస్.కె.సైదా, పోటు పూర్ణచంద్రరావు, జ్వాలా నర్సింహారావు, ప్రతానపు రామనాథం తదితరులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ మండల కార్యదర్శి శాకమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బాగం ప్రసాద్,బానోత్ చీనా,బానోత్ రవి, సురభిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శివ పూజలు నిర్వహించిన నత్తి మల్లేష్ దంపతులు



**మనోహరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామం కాళ్ళకల్ లోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో గల శివాలయంలో వేద పండితులు భాను ప్రకాష్ శర్మతో మార్గశిర బహుళ పాడ్యమి సోమవారం ఆరుద్ర నక్షత్రం ధనుర్మాసం మొదటి రోజు కావడంతో ఎంతో విశిష్టతను కలిగిన రోజునీ శివుని జన్మనక్షత్రం ఆరుద్ర, ధనుర్మాసం అనేది విష్ణుమూర్తికి చాలా ప్రీతి కరమైన ఈ మాసంలో చేసినటువంటి దానధర్మాలు, పూజలు ఎంతో అమితమైన ఫలితాన్ని ఈస్తుంది. సోమవారం ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తంలో గణపతి పూజ, స్వామి వారికి ఆవు పాలు, పెరుగు, నెయ్యి, వివిధ పళ్ళరాసాలతో రుద్రాభిషేకం నిర్వహించి, కొబ్బరి కాయలు పళ్ళు నైవేద్యం సమర్పించి, నూతన వస్త్రాలు, పూల దండలతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షులు కాళ్ళకల్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు నత్తి మల్లేష్ లావణ్య దంపతులు, గురు స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్, రేషన్ డీలర్ ముత్యం ప్రభాకర్ గుప్తా, ఎర్ర వెంకటేష్ , శ్రీనివాస్ గుప్తా, గంగిడి మల్లారెడ్డి, కుమ్మరి శ్రీపాల్, నేతికుంట సత్యం తదితరులు గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వాదంను పొందారు.



**బుర్జుగల్లీ హనుమాన్ టెంపుల్ పునర్నిర్మాణం పై మాటతప్పిన అంబర్ పేట దేవస్థాన సేవా సమితి - దేవాలయ పునర్నిర్మాణం పై కమిటీ వేసి కాలయాపన - నిర్లక్ష్యాన్ని వదిలి వెంటనే దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించాలని గ్రామస్తులు విజ్ఞప్తి అంబర్ పేట గ్రామ నడిబొడ్డున దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన బుర్జుగల్లీలోని హనుమాన్.**

*-అంబర్ పేట్, డిసెంబర్ 16 (నిఘాన్యూస్):*

## మనోహరాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామం

**మనోహరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** కాళ్ళకల్ లోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో గల శివాలయంలో వేద పండితులు భాను ప్రకాష్ శర్మతో మార్గశిర బహుళ పాడ్యమి సోమవారం ఆరుద్ర నక్షత్రం ధనుర్మాసం మొదటి రోజు కావడంతో ఎంతో విశిష్టతను కలిగిన రోజునీ శివుని జన్మనక్షత్రం ఆరుద్ర, ధనుర్మాసం అనేది విష్ణుమూర్తికి చాలా ప్రీతి కరమైన ఈ మాసంలో చేసినటువంటి దానధర్మాలు, పూజలు ఎంతో అమితమైన ఫలితాన్ని ఈస్తుంది. సోమవారం ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తంలో గణపతి పూజ, స్వామి వారికి ఆవు పాలు, పెరుగు, నెయ్యి, వివిధ పళ్ళరాసాలతో రుద్రాభిషేకం నిర్వహించి, కొబ్బరి కాయలు పళ్ళు నైవేద్యం సమర్పించి, నూతనవస్త్రాలు, పూల దండలతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షులు కాళ్ళకల్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు నత్తి మల్లేష్ లావణ్య దంపతులు, గురు స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్, రేషన్ డీలర్ ముత్యం ప్రభాకర్ గుప్తా, ఎర్ర వెంకటేష్, శ్రీనివాస్ గుప్తా, గంగిడి మల్లారెడ్డి, కుమ్మరి శ్రీపాల్, నేతికుంట సత్యం తదితరులు గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వాదంను పొందారు.

## ఉప్పల్ చర్చెస్ ఫాదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రి-క్రిస్మస్ వేడుకలు





### ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో ఉప్పల్ చర్చి ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో జరిగిన ప్రి-క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దలు, పలువురు కాలనీ సభ్యులు, భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరికీ ముందస్తు (అడ్వాన్స్) క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను రజిత పరమేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఈ పండుగ ప్రేమ, శాంతి, ఆనందాలను అందరికీ పంచాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రజిత పరమేశ్వర్ రెడ్డి, గోనే ఫిలిప్స్ లు తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ చర్చెస్ ఫాదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిషప్ జాషువ, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ కుమార్, రమేష్ బాబు, వసంత కుమార్, అగ్రిప్ప రాజు, గోనె అనిల్ కుమార్, ఆనంద్ గ్లోయ్, హెప్జిబహ్, రమేష్ పాల్, జాన్ వెస్లీ, తేజోమయ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగం కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### సీఐటీయూ డిమాండ్




**ఉప్పల్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** రవాణా రంగం లో పని చేస్తున్న వర్కర్స్, డ్రైవర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ సంవత్సరానికి 12000/ వేలు వెంటనే ఇవ్వాలనీ అల్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా బాద్యులు బంగారు నర్సింగరావు రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఉప్పల్ చౌరస్తా, విశాల్ మార్ట్, రామంతాపూర్ ప్రాంతాలలో ఉన్న ఆటో, ట్రాలీ, డీసీమ్, లారీ మెదలగు వాహనాల డ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల పై ఆర్టిఏ అధికారుల వేధింపులు ఆపాలని ప్రైవేట్ ఓలా, ఉబర్ యాప్స్ నియత్రించాలని, కేరళ మాదిరిగా ప్రభుత్వ యాప్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ చలాన్ భారాలు తగ్గించి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, కేంద్రం తెచ్చిన కొత్త చట్టం 2019 మోటార్ వాహనాల చట్ట సవరణ బిల్లు ఉపసమరించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, ఉప్పల్ కార్యదర్శి జె.వెంకన్న మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదుంచి నాలుగు లేబర్ కోడ్ లగా మారుస్తుందని, కార్మికుల హక్కులను కాలరస్తున్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవాలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ పై ఆందోళన, పోరాటలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో, ట్రాలీ యూనియన్ నాయకులు వెంకన్న, యాదయ్య, ఏ.వెంకటేష్, ఎల్లయ్య, పర్వతాలు,నరసింహ, దశరథ్,యాదగిరి, శేఖర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


## వివేక్ నగర్ లో డ్రైన్ బాక్స్ పనులను త్వరగా పూర్తి చేయండి

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**రామంతపూర్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** వివేక్ నగర్ లో కొనసాగుతున్న డ్రైన్ బాక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులకు సూచించారు. సోమవారం కార్పొరేటర్ అధికారులతో కలిసి వివేక్ నగర్ లో కొనసాగుతున్న రైన్ బాక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరగా ట్రైన్ పనులను పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, డిఈ నాగమణి, వీణ లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ప్రారంభమైన ధనుర్మాస విశేష పూజలు ప్రారంభం



**అంబర్ పేట, డిసెంబర్ 16 (నిఘాన్యూస్):** అంబర్ పేట చే నెంబర్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో సోమవారం ధనుర్మాస విశేష పూజలు ప్రారంభమయ్యాయి. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి వరకు ఈ ధనుర్మాస విశేష పూజలు కొనసాగుతాయి. ఆలయ ప్రధాన అర్చకులు కలకోట నరసింహచార్యులు నేతృత్వంలో ఈ విశేష పూజలు.

## క్రీడల్లో ప్రతిభ కనబర్చి గుర్తింపు తెచ్చుకోవాలి

### క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



**మధిర, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** గ్రామీణ యువత విద్యతో పాటు క్రీడా,సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించి సమాజంలో తగిన గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ.సీఎం కప్ మండల స్థాయిలో విజయం సాధించిన దెందుకూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలకు సోమవారం వెళుతున్న సందర్భంగా దెందుకూరు సొసైటీ చైర్మన్ - మాజీ సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ దంపతుల పుట్టినరోజు సందర్భంగా సోమవారం క్రీడాకారులకు టీ షర్ట్ లను అందించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఎంచుకున్న క్రీడలో నైపుణ్యాన్ని సంపాదించుకొని విజయాలు సాధించాలని,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగావకాశాల్లో క్రీడాకారులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలో స్థానం సంపాదించుకొని దెందుకూరు గ్రామానికి పేరుతేవాలని సూచించారు. కార్యక్రమంలో దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిటి చిన్ని, ప్రాథమిక పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లో 20 లక్షల తో ఏర్పాటు చేస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 16 (నిఘాన్యూస్):*

## వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులను సన్మానించిన ఏజేఆర్




**వలిగొండ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వర్కింగ్ జర్నలిస్టుని యూనియన్ కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు పారిశ్రామికవేత్త ఎలిమినేటి జంగారెడ్డి కార్యాలయాన్ని సందర్శించారు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేర

## బాపునగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర



**అంబర్ పేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ బాపునగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలని రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు, వినియోగంలో లేనటువంటి చేతిపంపును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారు

## రోడ్డు ప్రమాదంలో పూర్తిగా కాలును కోల్పోయిన యువకుడు..





**తూప్రాన్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ మండలంలోని వట్టూరు గ్రామ శివారులో కోల్టిఫారం నుండి బయటకు వస్తున్న జెసిబి, బైకు ఢీ కొట్టుకోవడం తో పూర్తిగా ఒక కాళ్లు పూర్తిగా విరిగి పంట చేనులో పడిపోవడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి బట్టు వెంకటేష్ కొంతనపల్లి 32 సంవత్సరాలు అవసర నిమిత్తం కొంతాన్పల్లి నుండి వట్టురు లో ఉన్న పొలం వద్దకు వచ్చే క్రమంలో సుభాష్ రెడ్డి కోల్టిఫారం లోనుండి జెసిపి బయటకు రావడంతో అతివేగంతో వచ్చిన బైకు జెసిబినీ డీకొట్టగా ప్రమాదం చోటుచేసుకుంది, వారి సహోదరుడు బట్టు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ యాదగిరి ఘటనస్థలికి చేరుకొని పూర్తి వివరాలను సేకరించి కేసును దర్యాప్తు చేపడుతున్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులను సన్మానించిన ఏజేఆర్.

**వలిగొండ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వర్కింగ్ జర్నలిస్టుని యూనియన్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పారిశ్రామికవేత్త ఎలిమినేటి జంగారెడ్డి కార్యాలయాన్ని సందర్శించారు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరేలా కృషిచేసే జర్నలిస్టులను ఆయన అభినందించి శాలువాతో సన్మానించారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏజేఆర్ ను సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్.



**వలిగొండఏ డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయంలో సోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు.

# విశ్వ శాంతికై 21 నుండి 31 వరకు 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3'

### పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** విశ్వ శాంతిని కాంక్షిస్తూ డిసెంబర్ 21 నుండి 31 వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం-3 కార్యక్రమం నిర్వహిస్తున్నామని ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వ శాంతికి, సకల ప్రాణి కోటి రక్షణకై పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీని పత్రీజీ స్థాపించారని అన్నారు. ధ్యానానికి సంగీతాన్ని జోడించిన పత్రీజీ ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ధ్యాన ప్రచారం చేశారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి వరల్డ్ మెడిటేషన్ డేగా డిసెంబర్ 21ను ప్రకటించడం అదే రోజు ధ్యాన మహా యాగం ప్రారంభం కావడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ధ్యానులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందన్నారు. భూమి మీద శాంతి రావాలి అంటే ప్రతీ ఒక్కరూ ధ్యానం చేయాలనేది పత్రీజీ లక్ష్యం అన్నారు. కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి 10 లక్షల మంది ధ్యానులు పాల్గొననున్నారని, వారికి ధ్యాన అన్న ప్రసాదం 12 రోజులు జరుగుతుందన్నారు. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని 11 రోజుల పాటు 225 గంటల అఖండ ధ్యాన మహాయాగం జరగనుందని వివరించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన యాగం 21న సా.5 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. సంగీత ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, పత్రీజీ వీడియో సందేశం, సత్సంగాలు, సాంస్కృతి కార్యక్రమాలు, ఆట లు, పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు జగదీష్ బాబా, జ్ఞాన వత్సల స్వామి, ఎర్రాప్రగడ రామకృష్ణ, శ్రీ దాజీ, శ్రీధర్ స్వామి నిత్తె సేవిని దేవి, నిత్య విద్యానంద భారతి, బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, మదన్ గుప్తా, స్వామి సిద్ధ యోగేశ్వర యోగిలతో గురు సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ బుద్ధ, సేత్ బాలకృష్ణ, మారం శివ ప్రసాద్, నిర్మల, సాంబశివరావు, దూళిపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసు జనవరి 10 కి వాయిదా వేసిన కోర్టు

### రేవంత్ రెడ్డి, వేం కీర్తన్ రెడ్డిలతో పాటు నిందితులందరూ హాజరుకావాలని కోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** నాంపల్లి ఈడి కోర్టులో ఓటుకు నోటు కేసు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ శాఖ దాఖలు చేసిన కేసులో పిటిషన్ పై వాదనలు జరిగాయి ఏ 2 ఉదయ్ సింహా, ఏ 4 జెరూసలేం మత్తయ్య, ఏ 7 సండ్ర వెంకట వీరయ్య నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. వేం నరేందర్ రెడ్డి కుమారుడు వేంకీర్తన్ రెడ్డి పేరును ఈడీ కేసులో నుండి తొలగించాలని ఇటివల వేం నరేందర్ రెడ్డి తరపున న్యాయవాదులు హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ హైకోర్టు కొట్టి వేసిన సందర్భంగా ఈడి న్యాయస్థానంలో ట్రయల్స్ ప్రారంభించాలని జెరూసలేం మత్తయ్య తరపు న్యాయవాది సాయి కృష్ణ న్యాయమూర్తిని కోరారు. అప్పుడు వేం నరేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డి తరపున న్యాయవాదులు తమకు మరికొంత సమయం ఇవ్వాలని వేంకీర్తన్ రెడ్డి హైకోర్టు క్వాష్ తిరస్కరణ పై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నామని మరొక రెండు నెలలు వాయిదాకు సమయం ఇవ్వాలని కోరగా న్యాయమూర్తి తిరస్కరించి, జనవరి 10వ తేదీన రేవంత్ రెడ్డి సహా నిందితులందరూ కోర్టుకు హాజరు కావాలని తీవ్రంగా మందలించారు. మీరు సుప్రీంకోర్టుకు వెళ్లాలంటే ఒక నెల సమయం చాలు, జనవరి 10న రేవంత్ రెడ్డి , వేం కీర్తన రెడ్డి లతో సహా నిందితులందరూ హాజరుకావాలన్నారు. మత్తయ్య తరపు న్యాయవాది మాట్లాడుతూ ఈడి కోర్టు తీర్పును ఆలస్యం చేసేందుకు, న్యాయస్థానాల యొక్క విధులను ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించి, కోర్టు ట్రయల్స్ విచారణ కొనసాగకుండా సహా నిందితులందరూ కాలయాపన చేస్తున్నారని, ఈ కేసు ద్వారా తన క్లయింట్ మత్తయ్య గత కొన్ని సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నాడని, త్వరగా కోర్టు ట్రయల్స్ ప్రారంభించాలని మత్తయ్య తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. అందుకు స్పందించిన న్యాయమూర్తి కోర్టు తీర్పు జనవరి 10కి వాయిదా వేసి రేవంత్ రెడ్డి, వేం కీర్తన రెడ్డి లతో సహా నిందితులందరూ హాజరుకావాలని ఆదేశించారు.



గ్రూప్-2 పరీక్షలు రెండవ రోజు సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను డిఎస్పి నల్లపు లింగయ్య పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ -163 సెక్షన్ (144) అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని పరీక్షలు పూర్తయ్యే వరకు పేపర్స్ అన్ని స్ట్రాంగ్ రూమ్ చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి పోలీసులకు

*-నారాయణపేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):*

# కార్మిక చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- ఏకపక్షం గా కనీస వేతనాల సలహా మండలి సభ్యుల ఎంపిక
- కార్మిక వ్యతిరేఖ విధానాల పై, 21 పై ఉద్యమం
- అఖిలపక్ష కార్మిక సంఘాల తీర్మానం
- ఈ నేల 23 న లేబర్ ఆఫీస్ ముందు ధర్నా
- బి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య వెల్లడి




**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏకపక్షంగా,ఇతర యూనియన్ల ప్రతినిధ్యం లేకుండా బోర్డు స్యులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యం లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పై నిర్ణయం జరిగినది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం లో బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని,కనీస వేతనాలు జిఓలు తగ్గించి తీయడానికి కుట్రకు చేస్తున్నారని, రాష్ట్రంలోని అన్నీ రకాలా కార్మికు ల సమస్యల ను పట్టించుకోవడం లేదన్నారు,కోటి 80 లక్షలు మంది కార్మికులున్న శాఖకు సంవత్సర కాలాంగ మంత్రి లేకపోవటం సిగ్గు చేటన్నారు. ఐక్య పోరాటాలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాయిబాబా, వి ఎస్ రావు, భూపాల్, ఏఐటీయూసీ షరీఫ్, ఐఎఫ్టియు ఎం.శ్రీనివాస్, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులతో రోడ్ల మరమ్మత్తులు

### ఆకారపు అరుణ్, పటేల్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**రామంతాపూర్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో రోడ్డు మరమ్మతులలో కార్యక్రమం భాగంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో రూ.30 లక్షల నిధుల వ్యయంతో వెంకట్ రెడ్డి నగర్ కల్లు కాంపౌండ్ ముందు గల్లీ లో రోడ్డు మరమ్మతు కార్యక్రమం ప్రారంభమైంది. రోడ్డు విస్తరణ కార్యక్రమం చేసినటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిళ్ళకంటి యాదయ్య, నరేందర్, సురేష్, సునీల్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగీర్, కిషోర్, సబ్బీర్, హన్మంత్ రావు, లక్ష్మి, హేమంత్, సుమిత్, ముస్తఫా, అసిఫ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన తీర్మానం చేసిన పలకవర్గం సభ్యులు




**తూప్రాన్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని టోల్ గేట్ వద్ద ఉన్న వే సైడ్ మార్కెటుకు ర్యాంపు, మెట్ల నిర్మాణం చేపట్టడానికి కౌన్సిలింగ్ సమావేశంలో తీర్మానించారు. అంతేకాకుండా వైకుంఠధామం వద్ద ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంకును ఉంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది, మున్సిపల్ ప్రజల అభీష్టం మేరకు వివిధ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణం ను ప్రభుత్వ నిధులచే మున్సిపల్ చైర్మన్ ప్రోద్భలంతో చాకచక్యంగా కొనసాగించడం జరిగింది దీనికి మున్సిపల్ కౌన్సిలర్లు అధికారుల అంగీకారంతో తీర్మానం చేయడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ సమావేశంలో చైర్మన్ మామిండ్ల జ్యోతికృష్ణ తోపాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్, కౌన్సిలర్ లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, రాముని గారి శ్రీశైలంగౌడ్, జీన్న భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేష్, భైరం ఉమా సత్యలింగం, తలారి పద్మ మల్లేష్, బానాపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవి లేకున్నా గ్రామానికి సేవ చేస్తా. పట్లోరి రాజి రెడ్డి.



**తూప్రాన్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పట్లోరి శ్రీలత రాజిరెడ్డి గత బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి ఐదు సంవత్సరాలు గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరిగింది. సర్పంచుల పదవీకాలం గడచిన గాని గ్రామానికి నేనున్నానంటూ తన దాతృత్వ హృదయంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల్లో తనూ అందజేసిన చెయ్యిగా ఉంటూ ప్రజల మన్నలను పొందుతున్నారు.

# మహిళలు రక్తహీనతతో అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.గీతా రాణి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** బాలికలు కౌమార దశ నుంచే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే రక్తహీనత దరిచేరదని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ గీతా రాణి వెల్లడించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం విస్మరించకూడదని సూచించారు. నగరంలోని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి డాక్టర్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో తనతోపాటు ప్రసూతి వైద్య నిపుణులు బాలికలకు, మహిళలకు, గర్భవతులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. బాలికలు పాఠశాల దశ నుంచే ఆరోగ్య నియమావళి పాటించడం శ్రేయస్కరమని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని పేర్కొన్నారు. రక్తహీనతకు ప్రధాన కారణం పోషకాహార లోపం అని కారణాలు తెలిపారు. దీంతోపాటు జన్యు సంబంధిత వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత, నులి పురుగుల సమస్య, తల సేమియా సమస్య తదితర కారణాలు తెలిపారు. రక్తహీనతకు లక్షణాలు సూచించారు. నీరసంగా ఉండడం, పని చేసేటప్పుడు ఆయాసం కనిపించడం, పని పట్ల శ్రద్ధ వహించకపోవడం, గుండె దడ, దడ అనిపించడం, నెలసరి ప్రక్రియ సక్రమంగా కాకపోవడం. కడుపు నొప్పి, తదితర లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక దశలోనే, ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. సంబంధిత డాక్టర్లు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. రక్తహీనత నిర్ధారణ అయితే, ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రలు, ఐరన్ విటమిన్ సి మాత్రలు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారికి ఐరన్ సుక్రోస్ సూదులు అవసరం మేరకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అవసరమైన వారికి రక్త ప్యాకెట్లు ఎక్కించడం జరుగుతుందని వివరించారు. రక్తహీనతను నిర్లక్ష్యం వహిస్తే మాత్రం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని స్పష్టంగా వివరించారు. గుండెపై ప్రభావం పడడం దీంతో ప్రాణాంతకమైన పరిస్థితి సైతం దాపురిస్తుందని స్పష్టంచేశారు. గర్భవతిగా ఉన్నప్పుడు ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం అవుతుందని అన్నారు. తద్వారా తల్లి ప్రాణానికి ముప్పు సంభవించే ఆస్కారం ఉందని గుర్తు చేశారు. కావున బాలికలు పాఠశాలలో చదువుకునే దశ నుంచే పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ఉత్తమం అన్నారు. ఐరన్ అధికంగా ఉండే క్యారెట్, బీట్ రూట్, తాజా ఆకుకూరలు, కోడిగుడ్డు మనం తినే ఆహారంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. తనతో పాటు సీనియర్ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ మమత, డాక్టర్ శ్వేత, డాక్టర్ సరిత, డాక్టర్ రోహిన్, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## శరణమప్ప అయ్యప్ప


### రామడుగులో మారుమోగిన శరణు ఘోష



**రామడుగు, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు బిక్ష కార్యక్రమాన్ని రామడుగు మండల కేంద్రంలోని షాపురం గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. రామడుగు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారులు గురు స్వామి జీకే, హరి శర్మ, ప్రకాష్ రెడ్డిల సమక్షంలో అయ్యప్ప శరణు ఘోష మారుమోగింది. గురు, పెరు, గద, గంట, కత్తి, కన్నె స్వాములు అంతా కలిసి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి షాపురం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద స్వామివారి 18 మెట్లు కొలుస్తూ శరణమప్ప అయ్యప్ప, స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామివారిని కొలిచి, మహా పడిపూజ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## ఆయుర్వేద సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కే.శ్రీనివాస్ రావ్



**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలోని హైదరాబాద్ జిల్లా ఆసుపత్రి కింగ్ కోటి ఆవరణలోని ప్రభుత్వ పాలీ క్లినిక్ ఆయుర్వేదం ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.శ్రీనివాస్ రావ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలుబు, దగ్గు, ఆయాసం, శరీరం నొప్పులు, కీళ్ల వాపు కు, కీళ్ల నొప్పులకు, నడుము నొప్పి, మడిమ నొప్పులు, చర్మ వ్యాధులు, తెల్ల మచ్చలు ఉన్నవారికి, మలబద్ధకం, అర్శమొలలు, కిడ్నీలో రాళ్లు, స్త్రీ సంబంధిత వ్యాధుల రోగులకు, తదితర వ్యాధిగ్రస్తులకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అవసరమగు ఔషధాలు అందించడం జరుగుతుందని తెలిపారు. బిపి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. పక్షవాతం, అర్శమొలలు కు పంచకర్మ క్షార సూత్ర చికిత్సలకు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఎర్రగడ్డకు పంపించడం జరుగుతుందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు ఆయుర్వేదం పై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఓ.పి సంఖ్య పెంచడం జరుగుతుందని సూచించారు. యోగా కేంద్రం నిర్మించడం జరిగిందని, యోగా కేంద్రంలో ఉదయం 5:30 నుంచి, 7 గంటల 30 నిమిషాల వరకు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. యోగా కేంద్రానికి మహిళలు, మగవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో నలభై ఔషధ మొక్కలతో హెర్బల్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఔషధ మొక్కల ఉపయోగాల గురించి వివరంగా వివరించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు 50 మంది వరకు ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఇండియన్ మెడిసిన్ ఫార్మసీ కాటేదాన్ నుండి ఆయుర్వేద ఆరోగ్య కేంద్రానికి ఔషధాలు అందుతాయని అన్నారు. తనతో పాటు డాక్టర్ బి. రాందాస్, ఫార్మసిస్ట్ జె. సంధ్య ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం 4 గంటల వరకు పాలి క్లినిక్ ఆయుర్వేదం ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటున్నామని పేర్కొన్నారు.

# ఐ ఎస్ సదన్ పిఎస్ లో కేటీఆర్ పై ఫిర్యాదు.



**ఐ ఎస్ సదన్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** బి ఆర్ ఎస్ (B R S) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఐ ఎస్ సదన్ పీఎస్ (P S) లో ఫిర్యాదు చేశారు మలక్ పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీను. ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తప్పుబడుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేటీఆర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. పదవిలో ఉన్న సీఎంపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన తమ ఊరుకునేది లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజల కోసమే పని చేస్తున్నారని తన సొంత స్వభావం కోసం కాదని చెప్పుకొచ్చారు. కేటీఆర్ ని వదిలేది లేదని తనకు తగిన శిక్ష వేయాలని కోరారు. ఈ ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చిన వారిలో కోట్ల లడ్డు, దాస్, శ్రీరాములు ఉన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామం హరిజన వాడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను.

*-నారాయణపేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):*



నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని లింగంపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారం ఇండ్ల మధ్యనే ఉండటం వలన చుట్టుపక్కల ఉంటున్న ఇండ్లవారు భయం భయంతో ఉంటున్నారు వీధిలో ఉంటున్న వారు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులకు ప్రమాదము జరగకముందే ఇక్కడ నుంచి

*-నారాయణపేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):*

# నేడు ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం.



**వలిగొండ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఈనెల 21 మధ్యాహ్నం 12 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగు సదస్సును జయప్రదం చేయాలని

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 50 వేల విరాళం



**రామడుగు, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని షాపురం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాములు మహా పడిపూజ మరియు భిక్ష కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు అందరి ఆధ్వర్యంలో సేవా సమితిని ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి నాంది పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన తోట కృష్ణ కవిత దంపతులు అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయలను ప్రకటించారు. వీరిని భక్తులు, గ్రామస్తులు అభినందించారు.

# రంగశాయి పేటలో హెూరెత్తించిన అయ్యప్ప శోభయాత్ర.

### అయ్యప్ప గ్రామ పడిపూజలి






వరంగల్ డిసెంబర్ 16 వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ లోని రంగశాయి పేటలో సోమవారం రోజున అయ్యప్ప స్వామి శోభయాత్ర హెూరెత్తించింది. రంగ శాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర రంగ శాయిపేట, ప్రాంతాలలోని పురవీధులలో కొనసాగింది. శోభాయాత్రలో భాగంగా అయ్యప్ప మాలధారులు సంకీర్తనలతోపాటు అయ్యప్ప.

# జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్రం జీఎస్టీ భారం తగ్గిస్తుందా..?

- ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..?
- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, డిసెంబర్ 16 (నిఘా న్యూస్): జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా..? పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత..ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# భక్తి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్



**తాండూరు, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** భక్తి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు విశ్వనాథ్ కదం, పవన్ ఠాగూర్ స్వాములు గురు స్వామి, సైలు గౌడ్ స్వామి, కేశవ స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్, అయ్యప్ప స్వామి మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్ మహారాజ్ అయ్యప్ప స్వామి ఆలయానికి సందర్శించి మహా పడిపూజ లో పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి భక్తి మారు మ్రోగిందని తెలిపారు. నర్సింగి నర్సింగ్ భజన బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భజనలు చేశారు. మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# డిగ్రీ కళాశాల కోసం సీఎంకు ఎమ్మెల్యే వినతి

- కళాశాల ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్
- విద్యాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సోమవారం అసెంబ్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ చదవడానికి గంగాధర్ తో పాటు చుట్టుపక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్ జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తుందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక మధ్యలోనే చదువు నిలిపేస్తున్న విషయాన్ని తాము గుర్తించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర కేంద్రంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల మండలాల విద్యార్థులకు కూడా డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువుగా ఉంటుందని, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని సీఎంను కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలందరికీ అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన నీటి సంఘ సభ్యులు..

**పలమనేరు, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని సాగునీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులతో పాటు సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రెండు రోజుల క్రితం పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సాగునీటి సంఘ ఎన్నికలు జరిగి అన్నిచోట్ల ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. దీంతో గంగవరం, పెద్దపంజాని మండలాల్లోని పలు సంఘాలతో పాటు పలమనేరు పట్టణ సాగునీటి సంఘ సభ్యులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమాలలో పెద్దపంజాని మండల మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, బైరెడ్డిపల్లి,వీ.కోట, గంగవరం, పెద్దపంజాణి, పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ,రంగనాథ్, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, ఆర్.బి.సి కుట్టిలతోపాటు నాయకులు మురహరి రెడ్డి, శ్రీరాములు, గిరిబాబు, నాగరాజు, ఖాజా చాంద్ బాషా,మదన్,శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# అలసత్వం వీడి అభివృద్ధిపై దృష్టి సారించండి.

- పట్టణంలో అభివృద్ధి మార్క్ కనిపించాలి..
- వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకూడదు..
- అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలి...
- పట్టణ అభివృద్ధి పై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే అమర్...

**పలమనేరు, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణంలో అడుగైనా అభివృద్ధి ముందుకు పడడం లేదని అధికారులు అలసత్వం వీడి అభివృద్ధిపై దృష్టి సాధించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అధికారులను ఆదేశించారు. పలమనేరులోని తన కార్యాలయంలో సోమవారం రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపట్టదలచిన ఎస్ టి పి ప్లాంటు, టౌన్ హాలు, బస్ షెల్టర్ల ఏర్పాటు, ఆర్వో ప్లాంట్ లు, పైప్ లైన్ పనులు మరియు షాపింగ్ గదుల ఏర్పాటు తదితర పనుల పురోగతిపై ఆయన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో అధికారులు ఇచ్చిన వివరణకు ఆయన అసహనం వ్యక్తం చేశారు. పనులు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయని వెంటనే పనులు జరిగేలా చూడాలన్నారు. రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పట్టణంలో అభివృద్ధి మార్కు కనిపించేలా కృషి చేయాలని కోరారు. ఇక వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికలతో నీటి ఎద్దడిని అధిగమించాలని సూచించారు. ప్రధానంగా గంగన్న శిరస్సు ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుంటే పూర్తిస్థాయిలో పట్టణ నీటి సమస్యను అధిగమించేందుకు వీలుంటుందని దానిపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా పట్టణ శివారులలోని గంటావూరు,గడ్డురు కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రధానంగా గంటాఊరు కాలనీలో ఈ మధ్య కాలంలో చేపట్టిన అక్రమ పట్టాల విచారణలో వెలుగు చూసిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనర్హులను గుర్తించి అర్హులకే స్థలాలు అందేలా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో తహసిల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టిపి బిఓ ఇందిరా, మున్సిపల్ సర్వేయర్ ఆంజనేయులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ వర్ధంతి పేదలకు అన్నదానం

**తిరుపతి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** తిరుపతి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని తిరుపతి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం తన మిత్రబృందంతో నిర్వహించారు. ఆదివారం స్థానిక రుయా హాస్పిటల్ వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం సందర్భంగా బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వెంకట రమణ అప్పట్లోనే అత్యంత మ్యాజిక్ తో ఎమ్మెల్యేగా గెలుపొందారవి ఆయన స్థానికులకు ఇటువంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే వచ్చి సమస్యలను పరిష్కరించే వారిని అలాగే పేదలకు పలువురికి ఆర్థిక సహాయాన్ని అందించి అలాగే ఇంటి సమానము ఇప్పించారని ఆయన చేసిన పోలీసులు తెలుపుతూ వెంకటరమ కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే వెంకటమ్మ చిత్రపటానికి పోమాలను వేసి పలువురు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంజీవి అలాగే బీసీ నాయకులు జగన్నాథం మిత్ర బృందం కొండా రామారావు, పనబాకం సురేష్, ఆర్టిస్ట్ చంద్ర, సుబ్రమణ్యం అలాగే కుటుంబ సభ్యులు రోహిత్ బాబు, తేజశ్రీ తదితరులు ఈ అదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా మొర ఆలకించండి రైల్వే మంత్రిగారూ

- తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సమస్యలపై పార్లమెంటు జీరో హవర్ లో గళమెత్తిన ఎంపీ గురుమూర్తి..

**తిరుపతి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని వివిధ రైల్వే సమస్యలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటు జీరో హవర్ లో గళమెత్తారు. ఈ సందర్భంగా పలు రైల్వే సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న రైల్వే ట్రాఫిక్ దృష్ట్యా రేణిగుంట-గూడూరు మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం కూడా అత్యవసరమని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న రైల్వే మార్గాలపై భారం తగ్గించి, ప్రయాణం వేగవంతం చేసేందుకు ఈ కొత్త లైన్ ఎంతో అవసరమనే విషయాన్ని వివరించారు. అలాగే పూడి, ఏర్పేడు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడం ద్వారా స్థానిక ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగవుతుందని తెలిపారు. ఇది స్థానిక ఆర్థిక వనరుల్ని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఈ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తెసుకోవాలని కోరారు. కోవిడ్-19 సమయంలో కొన్ని రైళ్ల స్టాపింగ్‌లను ఎత్తేశారని తిరిగి వాటిని పునరుద్ధరించాలని, అందులో భాగంగా వెందోడు, నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లలో నిలిపివేసిన రైళ్ల స్టాపింగ్‌లను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. తద్వారా ఈ ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని మంత్రికి ఎంపీ వివరించారు. తిరుపతి-నెల్లూరు మరియు కడప మధ్య మెము సర్వీసులు అందించడం ద్వారా నిత్యం ప్రయాణించే వారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గూడూరు అంబేద్కర్ నగర్ వద్ద ఇరుకైన అండర్ పాస్ కారణంగా తీవ్ర రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని. దీనిని విస్తరించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలను తగ్గించవచ్చని వివరించారు. తిరుపతి, విశాఖపట్నం మధ్య వందే భారత్ స్లీపర్ రైలు సేవలను అందించడం ద్వారా యాత్రికులకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు లభిస్తాయని ఎంపీ వివరించారు. అలాగే, తిరుపతి నుంచి వారణాసి -అయోధ్యకు కొత్త రైలు సర్వీసులు ప్రారంభించడం ద్వారా భక్తులు, యాత్రికులకు అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పించొచ్చని గౌరవ సభ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ గురుమూర్తి తీసుకెళ్లారు. కావున, ఈ ప్రాజెక్టులపై తక్షణం దృష్టి సారించి వాటి అమలును వేగవంతం చేయాల్సిందిగా రైల్వేమంత్రికి తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# పాపను ఎత్తుకొని ఆడించిన హెూం గార్డ్



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా రెండవ రోజు గ్రూప్ 2 పరీక్షలు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని ధార్మిక డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయడానికి ఒక మహిళ అభ్యర్థి తన రెండు నెలల పాపాతో వచ్చారు. తల్లి పరీక్ష రాయడానికి పరీక్ష కెంద్రంలోనికి వెళ్లడంతో నానామ్మ దగ్గర ఉన్న పాప ఏడవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూం గార్డ్ షాహనాజ్ గమనించి పాపని ఎత్తుకొని ఆడించింది.

# క్రీడలను ప్రోత్సహించడమే సీఎం కప్ పోటీల లక్ష్యం

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారులను సన్నద్ధం చేయడంలో భాగంగా సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి పండుగ వాతావరణంలో ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి టార్చ్ వెలిగించడం, ఎన్సీసీ కవాతు గౌరవ వందనం స్వీకరించడంతో ప్రారంభమైంది. టీజీఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి కబడ్డీ పోటీలను టాస్ వేయడం ద్వారా ప్రారంభించగా కలెక్టర్ క్రాంతి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు కల్పించడమే ఈ క్రీడల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సీఎం కప్ పోటీలు ఈ ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు.ఈ ఏడాది పోటీలకు 27 మండలాలు, 8 మునిసిపాలిటీలు నుంచి 1000 మందికి పైగా క్రీడాకారులు ఖోఖో, కబడ్డీ, యోగా, చెస్ వంటి క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక స్థిరత్వానికి, క్రమశిక్షణకు ఎంతగానో దోహద పడతాయని ఆమె వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం విద్యలో కూడా ప్రతిభను మెరుగుపరుస్తుంది. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం అనేది క్రీడల ద్వారా నేర్చుకునే విలువైన పాఠం అన్నారు. తన విద్యార్థి దశలో బాస్కెట్బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్ టోర్నమెంట్లలో పాల్గొన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. నిర్మల రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలోని ప్రతిభను వెలికి తీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని, ఈ ప్రయత్నం ద్వారా రాష్ట్రం తరఫున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, టి.ఎన్.జీ.ఓ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి అమూల్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి పివిఎన్ నగర్ లో 15లక్షలతో నిర్మాణమైతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాబు, సంపత్ రావు, కిషోర్, హరీష్, ఉదయ్, బాల పెంటయ్య, నాగేష్, ఉమేష్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.**

*-మల్కాజిగిరి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):*

# బాలాజీ నర్సింగ్, వినాయక నర్సింగ్

- ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్‌ల సంయుక్తంగా ఫ్రెషర్స్ డే
- ముఖ్య అతిథిగా ప్రముఖ సినీహీరో, డైరెక్టర్ మరియు వ్యక్తి వికాస ట్రైనర్ ప్రదీప్ కొండిపర్తి కి ఘన సన్మానం

**తిరుపతి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** బాలాజీ నర్సింగ్ కాలేజీ మరియు వినాయక నర్సింగ్ స్కూల్, మరియు ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే నిర్వహించారని అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీహీరో, డైరెక్టర్ మరియు వ్యక్తి వికాస ట్రైనర్ అయినటువంటి ప్రదీప్ కొండిపర్తి ని సన్మానించారని విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక గంధంనేనీ ఫంక్షన్ హాల్, బైరాగి పట్టడ, తిరుపతి నందు బాలాజీ నర్సింగ్ కాలేజీ, వినాయక నర్సింగ్ స్కూల్, మరియు ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీహీరో, డైరెక్టర్ మరియు వ్యక్తి వికాస ట్రైనర్ అయినటువంటి ప్రదీప్ కొండిపర్తి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్.రవీంద్రా రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎం ఈ ఎస్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కె.శంకరయ్య క్లాస్ వన్ కాంట్రాక్టర్, ఎం.గిరిజా మోహన్, సోషల్ యాక్టివిస్ట్ విచ్చేశారు. ముఖ్యఅతిథి ప్రదీప్ వ్యక్తి వికాసం పై విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని వారి ఫోకస్ అంతా ఆ లక్ష్యం పైనే ఉండాలని అప్పుడే వారు లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. ఆ లక్ష్యాన్ని ఎలా సాధించాలో ప్రజెంటేషన్ ని ఇచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ స్నేహం చిరకాలం ఉండాలంటే మనతోపాటు ఎదుటి వారికి కూడా క్వాలిటీ ఉన్నప్పుడే చిరకాలం నిలుస్తుందని, ఈ వేదిక పైన ఉన్న మిత్రులు ఎలమంచిలి ప్రవీణ్ గానీ శంకరయ్య గాని సోదరి గిరిజ మోహన్ గానీ దాదాపు 50 సంవత్సరాల నుంచి స్నేహాన్ని కొనసాగిస్తున్నామని ఈ వేదిక స్నేహానికి ఒక గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ అని దీనిని ఈ విద్యార్థి విద్యార్థినిలు అంతా ఒక రోల్ మోడల్ గా తీసుకొని వారి జీవితాంతం స్నేహితులతో సత్సంబంధాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ మనం స్నేహితునికి ఎంత దూరంలో ఉన్నావో అనేది ముఖ్యం కాదు మనసులు ఎంత దగ్గరగా ఉన్నాయనేది ముఖ్యమని అందువల్లనే ఈ 50 సంవత్సరాలుగా స్నేహాన్ని కలిసి కొనసాగించామని అన్నారు. ఈ సందర్భంగా గిరిజా మోహన్ మాట్లాడుతూ స్నేహానికి ఆడ మగ తేడాలు ఉండవని నిజమైన మిత్రులు ఎల్లవేళలా కష్టాలలోనూ మరియు సంతోషంలోనూ వెన్నంటే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, కరస్పాండెంట్ ఏలియమ్మ జాన్, ప్రిన్సిపల్స్ జెస్సి గ్రేస్, నవీన్ కుమార్, ఏ.గీత, డియర్ పింకీ,భార్గవి మోహన్ కృష్ణ, సునీల్ రెడ్డి, అఖిల్, హారిక తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రజావాణికి 69 ఫిర్యాదులు



**మేడ్చల్, కలెక్టరేట్, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 69 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# గురునాధం చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



## కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** గురునాధం చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మియాపూర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాధం చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్ కంపెనీ వారి సీయస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి చెరువు సుందరికరణ, పునరుద్ధరణ పనులను స్థానిక నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గురునాధం చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ మురికి కూపంలాంటి చెరువును స్వచ్ఛమైన మంచి నీటి చెరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లోకేష్ రమేష్, అనిల్, రాజేష్ సుధాకర్, కె.ఎస్ బాబు, నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

## సర్వే బృందాలతో మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ సమావేశం



**మల్కాజిగిరి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా సిబంధితో డిప్యూటీ కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి లో ప్రజా పాలన పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం మొత్తం 42,968 దరఖాస్తులు రావటం జరిగినది. ఈ మొత్తం దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను పరిశీలించుట జరుగుతుంది. ఇందుకు గాను డివిజన్ల వారీగా మొత్తం ఆరు బృందాలను ఏర్పాటు చేశారు. డీసీ జీ రాజు మాట్లాడుతూ సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించి అవసరమైన వివరాలు తెలుపవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్వే సిబంధి వారికి కేటాయించిన దరఖాస్తులను పరిశీలించి అరుహులైన వారిని గుర్తించి నివేదిక అందించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేని పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.

# సైనిక్ పురి యోగ సెంటర్ వార్షికోత్సవ వేడుకలు

## పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** భారతీయ యోగ సంస్థాన్ సైనిక్ పూరి సెంటర్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగ అనేది మన ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం అన్నారు. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు యదు కృష్ణ, జిల్లా అధ్యక్షులు హరినాథరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సెంటర్ ఇంఛార్జి శ్రీధర్, జోన్ అధ్యక్షుడు పురుస్తోత్తం, రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం నిజం కాదు

**వేములవాడ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని వచ్చిన వార్తలలో ఎలాంటి నిజం లేదని వేములవాడ శ్రీరాజరాజేస్వరా స్వామి దేవాలయం ఈవో ఓ విడుదల ప్రకటనలో



తెలిపారు. ప్రజా సభకు, విఐపి భోజనాలకు సంబందించి దేవాలయం నుండి ఇప్పటి వరకు ఎలాంటి నిధులు చెల్లించలేదని దేవాలయం నిధులు దేవాదాయ చట్ట ప్రకారమే వినియోగిస్తామని వివరించారు.

# కష్టపడి చదివి విజ్ఞాన అభివృద్ధిని పెంపొందించుకోండి

- ప్రవాస భారతీయుడు డాక్టర్ చేకూరి కోదండ రామానాయుడు.
- నైతిక విలువలతో కూడిన విద్యను అలవర్చుకోండి.
- లక్ష్య సాధనతోనే ఉన్నత శిఖరాలు సాధించవచ్చు.
- జన్మనిచ్చిన ఊరిలోని పాఠశాల అభివృద్ధికి చేయూత.

**రామచంద్రపురం, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి విజ్ఞాన అభివృద్ధిని పెంపొందించుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కమ్మ కండ్రిక గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ చేకూరి కోదండ రామానాయుడు అన్నారు. సోమవారం మండలంలోని మిట్టూరు గ్రామంలో ఉన్న చేకూరి నాగమనాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఎంచుకొని, లక్ష్య సాధన కోసం నైతిక విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలని కోరారు.విద్యార్థులు యోగా, వ్యాయామము, మిత భోజనం, పరిశుభ్రతను పాటించాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. విద్యార్థులు కష్టపడి చది మంచి మార్కులతో విజయం సాధించి,జన్మదిన తల్లిదండ్రులు, విద్య నేర్పుతున్న ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. చేకూరి ఆనంద నాయుడు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రిందట అమెరికాలో స్థిరపడిన మా అన్న డాక్టర్ చేకూరి కోదండ రామానాయుడు అమెరికాలో స్థిరపడి, జన్మనిచ్చిన ఊరిలో ఉన్న చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అనేక విధాలుగా దోహదపడ్డారని కొనియాడారు. పాఠశాలలోని విద్యార్థుల సాంకేతికాభివృద్ధి కోసం కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఉపాధ్యాయులు కోరగా వెంటనే ఆయన ఆమోదం తెలిపారు. పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న మరుగుజ్జు పేద విద్యార్థిని యాస్మిన్ శారీర పెరుగుదల కోసం వైద్య పరీక్షల కోసం డాక్టర్.చేకూరి కోదండ రామానాయుడు ఆర్థిక సహాయం అందజేస్తానని ముందుకొచ్చి మానవత్వం చాటుకున్నారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్ లేని విషయాన్ని తెలుసుకుని స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్‌లు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మా కుటుంబం ప్రభుత్వ పాఠశాలలలో చదివే పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే వాగ్దేవి మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలోజన్మించి, ఉన్నత విద్యను అభ్యసించి వైద్యులుగా ఇతర దేశాలలో స్థిరపడిన డాక్టర్ చేకూరు కోదండ రామానాయుడు ని ఆదర్శవంతంగా తీసుకొని విద్యార్థులు చదవాలన్నారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రవాస భారతీయుడు డాక్టర్.చేకూరి కోదండ రామానాయుడు ని దుశారులతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేకూరి జనార్దన్ చౌదరి, హనుమంత నాయుడు,హెచ్ఎం కె.వాగ్దేవి, ఉపాధ్యాయులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ.వెంకట్రామయ్య, స్వయంప్రభ, కృష్ణార్జునరెడ్డి, శ్రీనివాసులు, మురళి,ఫిజికల్ డైరెక్టర్ భార్గవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించండి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మరిన్నిసదుపాయాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజ నరసింహను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలుసుకున్నారు. పేద ప్రజలకు వైద్యం చేరువయ్యేలా ఆధునిక వసతులతో ఆపరేషన్ థియేటర్, ఐదు పడకల డయాలసిస్ యూనిట్, ట్రౌమ కేర్ యూనిట్, సి.టి.స్కాన్ సదుపాయాలు కలిపంచాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. డయాగ్నొస్టిక్ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చికిత్స చేసేందుకు అదనంగా మరో భవన సముదాయం నిర్మించాలని, ఒక బోరేవెల్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్లో లిఫ్టు తరచూ రిపేర్ అయితున్నదని దానికి సరైన మేంటెనెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పేషంట్ల అటెండర్ల కోసం బాత్రూంలు నిర్మించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధితగా అధికారులకు ఆదేశించారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ వివాదంలో హత్యాయత్నం



**ధర్మపురి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన మార్క లింగయ్య గౌడ్ (60) అనే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు సోమవారం దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూ తగాదాల కారణంగా మార్క లింగయ్యను హత్య చేయాలనే ఆలోచనతో అదే గ్రామానికి చెందిన మార్క శంకరయ్య, అతడి కొడుకు మార్క బాలయ్య ఇద్దరూ కలిసి కర్రలతో దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు మార్క లింగయ్య కొడుకు మార్క అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం.డి సాబీర్ తెలిపారు.

### ఐటీ కారిడార్‌లో... బొమ్మ పిస్టల్‌తో..

# బార్‌లో దోపిడీ

- స్నేహితుడితో కలిసి రూ.4.5 లక్షలు, ఎలక్ట్రానిక్ వస్తువులు దోచుకున్న బార్ మాజీ ఉద్యోగి
- రూ 5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**శేరిలింగంపల్లి, డిసెంబర్16 (నిఘా న్యూస్):** తనను ఉద్యోగంలో నుంచి తీసివేశారనే కోపం, ఎక్కడా పని దొరకడం లేదనే అక్కసుతో ఇద్దరు యువకులు బార్‌లో దొంగతనానికి పాల్పడ్డారు. తాను గతంలో పనిచేసిన బార్ అండ్ రెస్టారెంట్లోనే ఓ మాజీ ఉద్యోగి తన స్నేహితుడితో కలిసి దోపిడీకి పాల్పడ్డాడు. బొమ్మ పిస్టల్ చూపించి, సెక్యూరిటీ గార్డును బంధించి బార్ అండ్ రెస్టారెంట్లో 4.5లక్షల రూపాయల నగదు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులను చోరీ చేశారు. చివరికి బార్ అండ్ రెస్టారెంట్ మాజీ ఉద్యోగి పోలీసుల చేతికి చిక్కగా, అతని స్నేహితుడు పరారీలో ఉన్నాడు. నిందితుడి వద్ద నుంచి చోరీ చేసిన ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాలెడ్జ్ సిటీలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు కథనం ప్రకారం, ఒడిస్సా రాష్ట్రం పూరీ జిల్లాకు చెందిన శుభంకుమార్ జెనా (26), బిశ్వజిత్ పాండా(25)లు నగరానికి వచ్చి యూసుఫ్ గూడలో ఒకే గదిలో నివాసం ఉంటున్నారు. శుభంకుమార్ జెనా గచ్చిబౌలి నాలెడ్జ్ సిటీ ఆర్గస్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న టీవర్ బార్ అండ్ కిచెన్‌లో ఉద్యోగం చేసేవాడు. కాగా గత మూడు నెలల క్రితం శుభంకుమార్ పనితీరు నచ్చక బార్ యాజమాన్యం శుభం కుమార్‌ను పనిలో నుంచి తొలగించింది. ఇదే సమయంలో తన స్నేహితుడు బిశ్వజిత్ పాండా ఉద్యోగం సైతం పోవడంతో ఇద్దరు ఖాళీగా ఉన్నారు. గత మూడు నెలలుగా వీరు ఉద్యోగం కోసం ప్రయత్నించగా, ఎక్కడా ఉద్యోగం లభించలేదు. దీంతో తనను ఉద్యోగంలో నుంచి తొలగించిన టీవర్ బార్ యాజమాన్యం మీద కసి పెంచుకున్న శుభంకుమార్ అదే బార్లో చోరీ చేయాలని స్నేహితుడితో కలిసి పథకం వేశాడు. ఇందులో భాగంగా ఓ బొమ్మ పిస్తోలును కొనుగోలు చేశారు. ఈమేరకు ఈనెల 9వ తేదీన శుభంకుమార్, బిశ్వజిత్ కు ముఖానికి ముసుగులు ధరించి ఉదయం 6 గంటల ప్రాంతంలో టీవర్ బార్ అండ్ కిచెన్ లోపలికి ప్రవేశించారు. ఉదయం పూట కావడంతో బార్ లో ఎవ్వరూ లేక పోగా, కాపాలాగా ఉన్న సెక్యూరిటీ గార్డును బొమ్మ పిస్తోలు చూపించి బెదిరించారు. సెక్యూరిటీ గార్డు వద్ద ఉన్న సెల్ ఫోన్ ను తీసుకొని అతన్ని స్టోర్ రూమ్‌లో బంధించారు.

అనంతరం బార్‌లో ఉన్న కౌంటర్ తాళాలు తీసుకొని లాకర్‌లో ఉన్న 4.5లక్షల రూపాయల నగదు, ఓ ఐప్యాడ్, లాప్టాప్ ను దొంగలించి అక్కడి నుంచి పారిపోయారు. దీంతో రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు బార్ లోపల ఉన్న సిసి కెమెరాలు, బార్ పరిసరాల్లో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి బార్ మాజీ ఉద్యోగి శుభం కుమార్ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈమేరకు నిందితుడి కోసం గాలింపు చేపట్టిన రాయదుర్గం పోలీసులు సోమవారం శుభం కుమార్ ఒడిస్సా వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 5 లక్షల రూపాయల విలువైన 1.5 లక్షల నగదు, ఓ ఐప్యాడ్, ఓ లాప్టాప్, చోరీకి ఉపయోగించిన బొమ్మ పిస్తోలును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు బిశ్వజిత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



## సంస్థాగత ఎన్నికలకు బిజెపిని బలోపేతం చేద్దాం



**రాజన్నసిరిసిల్ల, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** సిరిసిల్ల నియోజకవర్గ సమావేశం బిజెపి సంఘటన్ పర్వ్‌లో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గంలో బెల్గాం (కర్ణాటక) ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల అధికారి అభయ్ పాటిల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో అభయ్ పాటిల్ మాట్లాడుతూ సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే కార్యక్రమాల కోసం ప్రణాళిక చేయడంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి రేగుల మల్లికార్జున్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి సభ్యత్వ నమోదు కన్వీనర్ సంతోష్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గరిపెల్లి ప్రభాకర్ వివిధ మండలాల అధ్యక్షులు యువ మోర్చా నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై కేసులను ఎత్తివేయాలి

### మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు



**అశ్వారావుపేట, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అశ్వరావుపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొవాలని భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తిచేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అశ్వారావుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# గుత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్





**ఏటూరునాగారం, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** సోమవారం మండల కేంద్రంలోని అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300దుప్పట్లు220, స్వెటర్స్, 100మఫ్లర్స్ పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయ గూడాలు ముసలమ్మ తొగూడెం, మోద్యాల తోగూడెం, చింతలపాడు, గుర్రాల బావిగూడెం ప్రజలకు పంపిణీ చేశారు. సందర్భంగా స్థానిక సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవి గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గుడాలలో ఏవైనా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్, శ్రీకాంత్, ప్రసన్న అఖిల తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేస్తే జరిమానా తప్పదు

### హెచ్చరిస్తున్న మైకు, సీసీ కెమెరా ఏర్పాటు



**కాప్రా డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ శాలివాహన కాలనీ లో సీసీ కెమెరాలు మైకుల ఏర్పాటు వలన చెత్త వేయడం అరికట్టడమే కాకుండా మలమూత్ర విసర్జన జరగకుండా అరికడుతున్నామని తెలిపారు. సీసీ కెమెరాలు, మైకులు స్వచ్ఛందంగా తమ స్వంత ఖర్చులతో పెట్టించిన డి చిన్న నరసింహ కోట రవి, నగేష్ లను సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ శాలువాతో సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతావారు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మన కాలనీలను శుభ్రంగా ఉంచుటకు తద్వారా స్వచ్ఛ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు తోడ్పడాలని వారిని అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ సంజీవ ,అంజలి, సుబ్రహ్మణ్యం, మిరియాల సాయిలు ,రాంకీ సంస్థ నుండి సాకేత్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సూపర్వైజర్ చందు కొంతమంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ప్రస్తుతము ట్రాన్స్ఫర్ స్టేషన్లో రెండు కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరము వాహనాలతో గార్డెన్ జవహర్ నగర్ కు తరలించే విషయము మరియు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చుని తెలియజేశారు.

# శిల్పా ప్లై ఓవర్ పనుల వేగం పెంచండి

### జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి పనుల పరిశీలన




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** శిల్పా ఫ్లై ఓవర్ రెండో దశ నిర్మాణ పనులను మరింత వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. స్లాబ్‌లు సహా అనుసంధానమైన పనులు జాప్యం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారులతో కలిసి కమీషనర్ ఇలంబర్తి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితో పాటు సర్వీసు రోడ్డు నిర్మాణం, ఆస్థుల సేకరణ అంశాలను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి కమీషనర్‌కు వివరించారు. హెచ్ఎండబ్ల్యుఎస్ బ్యాలెన్స్ యుటిలిటీ షిఫ్ట్‌కు చర్యలు తీసుకోవాలని సదరు విభాగంతో సమన్వయం చేస్తున్నట్లు, పూర్తి కాగానే సర్వీస్ రోడ్డు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని జడ్‌సీ తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పియర్స్ క్యాప్, డెక్ స్లాబ్ కాస్టింగ్ నిర్మాణ పనుల వేగం చేయాలని, సర్వీసు రోడ్డు పనులకు ఆటంకంగా ఉన్న ఆస్థుల సేకరణను చేపట్టాలని ఆదేశించారు. గచ్చిబౌలి కూడలిని మరింత విస్తరించటం ద్వారా ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డుగా ఉన్న కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యాన్మాయ ఏర్పాటు చేయాలని కమీషనర్ స్పష్టం చేసారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ దేవానంద్, డీసీ ముకుందారెడ్డి, సీపీ శ్యాంకుమార్, రోడ్ వైడనింగ్ అధికారి రవీందర్, ఏసీపీ వెంకటరమణ, ఈఈ మల్లిఖార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బండ్లగూడలో స్వాములకు అన్నదానం



**దమ్మాయిగూడ, డిసెంబర్ 16 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి బండ్లగూడలోని చిత్తారమ్మ గుడిలో సోమవారం ఊట్కూర్ నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో పోలు సంతోష్ గౌడ్, గురుస్వామి, మడ్డి పాండు గౌడ్ గురుస్వామి కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం అయ్యప్ప స్వామి నరేష్ బుచ్చిరెడ్డి జన్మదిన సందర్భంగా హరికృష్ణ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో సన్నిధాన స్వాములతో కలిసి బండ్లగూడ చిత్తారమ్మ దేవాలయం ఆవరణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నరేష్ (బుచ్చిరెడ్డి) అయ్యప్ప స్వాములకు సాయంత్రం అల్పాహారంను సమకూర్చడం జరిగింది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com